

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న యాదవులు, కురుమలు (వార్త 6లో)

మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
శనివారం । 23 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8



# ఆరు సీట్ల కోసం పొంగులేటి పట్టు

## అనుచరులకు టికెట్లు ఇప్పించేందుకు విశ్వప్రయత్నం ఢిల్లీలోనే మకాం...

**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్థానాల్లో ఆరు సీట్లు కోసం పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్టు బడుతున్నట్లు తెలుస్తోంది. ఇల్లందు, పినపాక, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం సీట్లను తన అనుచరులకు ఇప్పించుకునేందుకు ఆయన ఢిల్లీలోనే మకాం వేశారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలోనూ ఆయన తన వైఖరి చెప్పినట్లు సమాచారం. అయితే సర్వే ఆధారంగానే టికెట్లు ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు తెలిసింది.

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరకముందు నియోజకవర్గాల వారీగా ఆయన ఇన్‌ఛార్జీలను ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరిన తర్వాత పార్టీ గెలుపు కోసం అందరినీ కలుపుకుని పోతామని ప్రకటించారు. టికెట్ల కోసం కాంగ్రెస్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పొంగులేటి అనుచరులంతా ఇల్లందు, పినపాక, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం స్థానాల్లో దరఖాస్తులు చేసుకున్నారు. పొంగులేటి సైతం కొత్తగూడెం, ఖమ్మం, పాలేరు స్థానాలకు దరఖాస్తు చేసుకున్నారు.

**నియోజకవర్గాల్లో టికెట్ల కోసం పోటీ తీవ్రం**

ఇల్లందు నియోజకవర్గంలో 43 మంది పైగా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధిక పోటీ ఇక్కడి నుండే ఉంది. ఇక్కడ మాజీ ఎంఎల్ఏ కోరం కనకయ్యకు టికెట్ ఇప్పించాలని పొంగులేటి ఆలోచన. సత్తుపల్లిలో త్రిముఖ పోటీ ఉంది. ముఖ్యంగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, 2లో..



# మంత్రి కేటీఆర్ తో జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు భేటీ

## అసెంబ్లీ ఎన్నికల వ్యూహం, పలు సమస్యలపై చర్చ

**మధిర, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ లో రోడ్లు, డ్రైన్లు వాటి మారమ్మతులకు, సిసి రోడ్లకు, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికలలో మధిర నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేలా కృషి చేయాలని ఆయన కోరారు.

# పేదల ఇళ్లస్థలాలకు పట్టాలు

## గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు
## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, సెప్టెంబరు 22(మనం బ్యూరో):** ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు వారి ఆధీనంలో ఉన్న ఇంటి స్థలాన్ని వారికే పూర్తి హక్కులు కల్పించి నిశ్చింతగా జీవంచేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కె.చంద్రశేఖర్రావు ఆలోచన చేసి ప్రభుత్వ ఉత్వర్వునెం.58 పథకం క్రింద పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి కూడా ఇళ్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రంలో 398 మంది లబ్ధిదారులకు జి.ఓ.58 పట్టాలు, గృహలక్ష్మి పథకం కింద 230 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్వర్వులు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్నాం, ఎప్పుడు స్వాధీనపర్చుకుంటారో అనే ఆందోళనలో ఉన్న అర్హులైన వారందరికి పట్టాలు ఇచ్చి సర్వహక్కు పత్రాలు ఇచ్చి వారికి భరోసా కల్పించినట్లు తెలిపారు. 2014 నుండి 2020 వరకు ఉంటున్న వారి నివాస ధృవ పత్రాల ఆధారంగా మీ సేవ ద్వారా దరఖాస్తు సమర్పించిన అర్హులందరికి క్షేత్రపరీశీలన చేసి పారదర్శకంగా మొదటి విడతగా 3,253 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి పేదవారికి స్వంత ఇల్లు ఉండాలనే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల సంకల్పంతో పట్టణంలో ఇప్పటికే 2 వేల మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గృహలక్ష్మి పథకం క్రింద మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు 2లో..



# మహాఅన్నదానం ప్రారంభించిన మల్లు నందిని

**మధిర, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** మధిర మండలం ఆత్కూర్ గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడుకు సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమాన్ని మాజీ ఏఎంసీ చైర్మన్ రంగా హనుమంతరావుతో కలిసి నందిని విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు కిషోర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్తా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, దెందుకూరు సర్పంచ్ కోట విజయశాంతి , సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ ,మధిర కౌన్సిలర్ కోన దని కుమార్ ,మధిర మాజీ జెడ్పిటిసి నాగభూషణం, మధిర మండల కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ , గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం , బీసీ సెల్ ప్రెసిడెంట్ చిలువేరు బుచ్చిరామయ్య , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వరరెడ్డి ,మీనగు రాములమ్మ,



మీనుగు వెంకటేశ్వర్లు, మీనుగు చైతన్య అంకె వేలాద్రి ఖమ్మం పార్టీ రవికుమార్ కంచిపోగు లాజర్, కంభంపాటి నాగయ్య ,మీనుగ సత్యం ,బిట్రా ఉద్దండయ్య , సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మీనుగువేలాద్రి,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ నాయక్, మాగం ప్రసాద్, తోట సాయి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక ఉత్సవ కమిటీలకు కందాల దీప్తి ఆర్థిక సాయం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం లో ఉన్నటువంటి 1200 వినాయక ఉత్సవ విగ్రహాలకి విగ్రహానికి 10 వేల చొప్పున ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో భాగంగా ఎంఎల్ఏ కుమార్తె దీప్తి తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామాలలో పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి, అజ్మీర తండా, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, తాళ్ళచెరువు, తిమ్మక్కపేట, ఎర్రగడ్డ, కోక్కిరేణి తదితర గ్రామాలలో ప్రతి విగ్రహానికి పదివేల రూపాయలు శుక్రవారం పది వేల చొప్పున అందచేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, తిరుమలాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, కందాల స్టాలిన్ రెడి, మండల ఉపాధ్యక్షుడు ఆర్మీ రవి, మల్లయ్య, నరేష్, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నామ పేదల పక్షపాతి

## ఎంపీ నామ ఆదేశాలతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

**ఖమ్మం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ కార్యక్రమానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ఎక్కడ కార్యక్రమం నిర్వహించినా అన్ని యూనియన్ల ఆటో డ్రైవర్లు భారీగా పాల్గొని, ఖాకీ చొక్కాలు అందుకుని, నామ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



అందులో భాగంగా శుక్రవారం కొణిజర్ల మండలం చిన్న మునగాల, చింతకాని మండలం బస్వాపురం తదితర గ్రామాల్లో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు భారీగా ఖాకి చొక్కాలు పంపిణీ చేశారు. చిన్న మునగాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య వక్తలు మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు పేదల, కార్మిక పక్షపాతి అన్నారు. ఒక వైపు ఎంపీ గా, మరో వైపు తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తూ , పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిఎస్ సి ఎస్ చైర్మన్ చెరుకమల్లి రవికుమార్ , గ్రామ సర్పంచ్ కాంపల్లి స్వప్న , ఉప సర్పంచ్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు , బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి ఇల్లిందల కృష్ణ , వార్డ్ సభ్యులు కోరిన రాముడు, అయినాల నగేష్, సురేష్, నరసింహారావు , ఆటో యూనియన్ సభ్యులు నాగేశ్వరరావు , రాంబాబు, బర్ధే సాయి వినయ్ , దిలీప్, నాగరాజ్ , కృష్ణ , శీను, లాలు తదితరులు పాల్గొన్నారు.

**బస్వాపురంలో....**

చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు , గ్రామ మాజీ సర్పంచ్ సామ నాగేశ్వరరావు, దొడ్డ రాంబాబు, చంద్రనాని రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి సభ్యులు కొండలరావు, కిలారు రాంబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దొడ్డ రోశయ్య,తదితరులతో పాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లస్థలాలకు పట్టాలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గానికి 3 వేల మంది చొప్పున జిల్లాలో 15 వేల 5 వందల మంది లబ్ధిదారులకు మూడు విడతలుగా బేస్మెంట్, స్లాబ్ లెవల్, నిర్మాణం పూర్తి దశలలో ఒక లక్ష రూపాయల చొప్పున మూడు లక్షలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ పేద ప్రజలు స్వంత నివాసం ఏర్పాటు చేసుకోవాలని ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఏదో ఒక నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్న వారు వేల సంఖ్యలో భయం భయంగా జీవించే వారని, అట్టి వారి స్థితిగతులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి హక్కు కల్పించాలనే సంకల్పంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రవర్యులు ప్రభుత్వ ఉత్వర్వునెం.58 క్రింద రెగ్యులరైజ్ చేయలని ఆదేశించడం జరిగిందని, మొదట్లో 2016 వరకు ఉన్న వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందని, రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు అయిన పిదప జిల్లా మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్కుమార్ గారి చొరవతో 2020 వరకు ఆదీనంలో ఉన్న వారికి సైతం పథకం క్రింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. రెండవ విడతలో 15 వేల దరఖాస్తులు రావడం జరిగిందని, ప్రతి లబ్ధిదారుని వద్దకు వెల్లి విచారణ చేసి లబ్ధిదారులచేత దరఖాస్తు చేయించి వారికి పట్టా వచ్చేలా జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహాశీల్దార్లు కలెక్టరేట్ సిబ్బంది అందరూ విశేషకృషి చేయడం వల్ల పారదర్శకంగా ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తొడ్పాటు నందించిన వారందరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోనే హైద్రాబాదు తరువాత రెండవ స్థానంలో ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పట్టాలు అందించడం జరిగిందన్నారు. దీనితో పాటు ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించలనే సంకల్పంతో రూపకల్పన చేసిన పథకం గృహలక్ష్మి క్రింద 230 మంది లబ్ధిదారులకు రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు మంజూరు ఉత్తర్వులు అందించారన్నారు. లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని మూడు విడతలుగా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లునీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరీ, ఆర్.డి.ఓ గణేష్, తహాశీల్దారు స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ పేటలో ఫ్రైడే-డ్రైడే

**ఏన్కూరు, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామపంచాయతీలోని ఇందిరా నగర్ కాలనీ అంబేద్కర్ నగర్ కాలనీల్లో శుక్రవారం ఫ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ళను, పరిసరాలను పరిశీలించి పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. నీటి తొట్లలోని నిల్వ నీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు తొలగించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని, తద్వారా విష జ్వరాలబారిన పడతారని దీని దృష్టిలో ఉంచుకొని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, ఎంపీడీవో వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శి శివ, ఆరోగ్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకు పూజ

**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** బురాహాన్ పురం 50వ డివిజన్ మేకల సంగయ్య వీధి శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకు పూజ ను నిర్వహించారు . అధిక సంఖ్యలలో మహిళా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో ఆదిమూలం సత్యబాబు , మేకల రమేష్ , ఏపూరి దామోదర్ , మల్లం సంతోష్ , కుల్ల సంజయ్ ,ఆదిమూలం భాను సంతోష్ , పొంగోతు అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# ఆరు సీట్ల కోసం పొంగులేటి పట్టు

(మొదటి పేజీ తరువాయి)

పిసిసి నాయకులు కోటూరి మానవతారాయ్‌తో పాటు పొంగులేటి అనుచరుడు కొండూరి సుధాకర్ దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో సుధాకర్‌కు టికెట్ ఆశిస్తున్నారు. వైరాలో విజయబాయి, అశ్వారావుపేటలో జారె ఆదినారాయణ, పినపాకలో మాజీ ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెంలో నాగ సీతారాములుకు టికెట్ ఇప్పించాలని పొంగులేటి పట్టుబడుతున్నట్లు తెలియవచ్చింది. ఆయా నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న వారి సంఖ్య చాంతాడంతా ఉంది. కొత్తగూడెంలో మాజీ ఎంఎల్సి పోట్ల నాగేశ్వరరావు, టిపిసిసి నాయకులు ఎడవెల్లి కృష్ణ పోటీ పడుతున్నారు. అశ్వారావుపేట మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జెడ్పీటిసి సున్నం నాగమణి, టిపిసిసి నాయకులు వగ్గెల పూజ టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పటికే పొంగులేటిపై తాటి వెంకటేశ్వర్లు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో తన అనుచరుడైన జారె ఆదినారాయణకు టికెట్ ఇప్పించుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# మహిళా బిల్లును ఆమోదించడం హర్షనీయం

**జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించడం హర్షనీయం అని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ అన్నారు. చారిత్రాత్మకమైన ఈ మహిళ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించడం అభినందనీయమని రవివర్మ అన్నారు. ఈ 33 శాతం రిజర్వేషన్ అన్ని కులాలకు సంబంధించిన మహిళలకు జనాభా ప్రాతిపదికన కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు అవకాశాలు కల్పించాలని పార్లమెంట్ లో ఎంతో పోరాటం చేశారని నాడు హిందూ సాంప్రదాయాలకు కట్టుబాట్లకు మహిళలు అనేక సంవత్సరాలు ఇంటికే పరిమితమై అణచివేయబడ్డారని అన్నారు. తర్వాత కాలంలో అంబేద్కర్ స్ఫూర్తితో అనేక హక్కులు అవకాశాలు కల్పించబడ్డాయని రవివర్మ తెలిపారు. నేడు పార్లమెంట్ శాసనసభ వ్యవస్థలో మహిళల కు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మహిళలు రాజకీయంగా మరింత అభివృద్ధిని సాధిస్తారని మహిళా సాధికారిత పరిడ విల్లుతుందని రవివర్మ



పేర్కొన్నారు. మహిళా బిల్లుతో అంబేద్కర్ కన్న కలలు సాఫల్యం చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 50 లక్షల ఖర్చుతో డ్రైనేజీ మంజూరు



**పాల్వంచ, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుని నవభారత్ సెంటర్లో డ్రైన్ సదుపాయం లేక చాలా ఇబ్బందులు వస్తున్నాయని గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు విన్నవించగా ఆయన వెంటనే స్పందించి నవభారత్ సెంటర్ నుండి కెసిఆర్ నగర్ బ్రిడ్జి వరకు 50 లక్షల రూపాయలతో ఒక కిలోమీటర్ వరకు డ్రైన్ మంజూరు చేశారు. దీంతో నవభారత్ గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను నవభారత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండెల శ్రీనివాస్, రాంబాబు, వీరన్న, అక్బర్ గాంధీ,దేశినేని సంతోష్,మన్నే సమ్మయ్య,దాబా శంకర్, వీరాస్వామి, నవభారత్ ఆనంద్ తదితరులు పర్యవేక్షించారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి కర్తవ్యం

**...విద్యార్థుల అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ ఎం శ్రీనివాస్**



**భద్రాచలం, సెప్టెంబర్ 22( మనం న్యూస్):** సమాజంలో అందరి కోసం రూపొందించిన ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం మనందరి కర్తవ్యం అని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎం శ్రీనివాస్ అన్నారు. భద్రాచలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.వాహనాలను నడిపేవారు తప్పక డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,అలాగే ద్విచక్ర వాహన చోధకులు తప్పక హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలను నడపడం వలన జరిగే ప్రమాదాలకు అమాయకులు సైతం బలయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఎంత మాత్రం క్షేమదాయకం కాదని హితవు పలికారు.ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ రాంగ్ రూట్లో వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు సైతం విచ్చలవిడిగా మైనర్లకు వాహనాలను ఇచ్చి ప్రోత్సహించడం మంచిది కాదని సూచించారు. మనందరి రక్షణ కోసం రూపొందించిన ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించిన వారిపై పోలీస్ శాఖ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి స్కూల్ లో గణేష్ నిమజ్జన వేడుకలు



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** మండలంలోని సారపాక గ్రామ పంచాయతీ ప్రగతి స్కూల్ నందు బొజ్జ గణపయ్య నిమజ్జనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి ఈ వేడుకలలో పాల్గొన్నారు. మేళ తాళాలతో నృత్య ప్రదర్శనలతో ఘనంగా ఊరేగించారు. అనంతరం నిమజ్జనం వేడుకల్లో 9వ తరగతి విద్యార్థులంతా కలిసి ఘనంగా ఊరేగించి కోలాహలంగా బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి హెచ్ఎం సత్యనారాయణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఆటోలో డీజే బాక్సులు పెడితే చర్యలు : ఎస్ఐ



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** ప్రజలకు ఇబ్బందికరంగా ఆటోలో సౌండ్ బాక్స్ లు పెట్టి విపరీతమైన సౌండ్ తో మండలంలో తిప్పినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాద బారిన పడేలా నడిపినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలను ప్రధాన సెంటర్లో ఎక్కడపడితే అక్కడ ఆపి ప్రయాణికులకు, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలిగించినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ ఖాకీ చొక్కా ధరించి ఉండాలని ఆటో నడిపే ప్రతి డ్రైవర్ లైసెన్స్ పొంది ఉండాలని సూచించారు.

## జోనల్ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన ఎంపీపీ



**దమ్మపేట, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** అశ్వారావుపేట గ్రామంలోని స్థానిక వ్యవసాయ కళాశాల నందు నిర్వహించిన అశ్వారావుపేట నియోజక వర్గ జోనల్ స్థాయి ఆటల పోటీలను ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ స్థాయి పిటి లు, దమ్మపేట యమ్ ఈ వో ఎంపీపీ కి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీపీ జాతీయ పథకాన్ని ఎగరవేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలకు ఆటలు అనేవి చాలా మానసిక ఉల్లాసాన్ని, కలిగిస్తాయని అలాగే ఆరోగ్య పరంగా మంచి ఫలితాన్ని ఇస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే మెచ్చా.నాగేశ్వర రావు ఆధ్వర్యంలో మన మండలంలో నాలుగు గురుకులాలు నిర్వహిస్తున్నామని, గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి గాను 1,25,000 రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతి ఒక్క పాఠశాలను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను అందిస్తూ అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని తెలియజేశారు .అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆటల ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు దమ్మపేట యమ్ ఈ ఓ కె.లక్ష్మీ, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ డీన్ శ్రీనివాస రెడ్డి,ఇజిట గరల్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, జోనల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.సృజన మరియు పిటి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విలేకరిపై దాడి అమానుషం

**టి యూ డబ్ల్యు జె ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా**



**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** మండల కేంద్రంలో గురువారం ఓ విలేఖరి పై ఆర్.ఎం.పి తో సహ కొందరు వ్యక్తులు దాడి చేయడం అమానుషమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని టి యు డబ్ల్యు జే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ, జిల్లా అధ్యక్షులు వట్టి కొండ రవి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుర్రం రాజేష్, చంద్ర నరసింహారావు, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఈశ్వర్, అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ఆళ్లపల్లి మండల కేంద్రానికి చేరుకొని సంబంధిత విలేకరిని కలిసి దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐని కోరడం జరిగింది. మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో విలేకరి యూనియన్ సభ్యులు శోభన్, నాగేశ్వరరావు, లింగాల వెంకన్న, ముత్యం, రాధాకృష్ణ, తాడూరి శేఖర్, కుమార్, నటరాజ్, విజ్ఞాన్, సలీం, ఏబీఎన్ రమేష్, బండారి శేఖర్, మహేందర్ రెడ్డి, చాంద్ పాషా, సుదర్శన్, సంపత్, గట్టేశం, వేణు,రమేష్ఇల్లెందుల నాగేష్..తొడిశెట్టి నాగరాజు,యాకయ్య యాకుబ్, నారాయణ సంపత్, తాళ్లపల్లి శ్రావణ్, కాసబోయిన వెంకటేశ్వర్లు, సదానంద చారి,బుర్ర సతీష్, కోతి శేఖర్, పరమ ప్రభాకర్ తాళ్లపల్లి శేఖర్, ప్రవీణ్, సద్గుణ చారి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు గ్లాసులు పంపిణీ

**భద్రాచలం, సెప్టెంబర్ 22( మనం న్యూస్)** లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం టేకుల చెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతుల కలపలలో లయన్స్ క్లబ్ ముందు ఉంటుందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో అనేకమంది ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అనేక రూపాలలో ప్రోత్సహించడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు లయన్స్ క్లబ్ ఎప్పుడు తోడ్పాటు అందిస్తూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్లిపెల్లి రంగారెడ్డి, కోన జయరాజు, పంజా సునీల్, కాంత్,హెచ్ఎం మాధవి,గంధం సునీత,వరప్రసాద్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెంలో బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలి

## ...తహశీల్దార్ రామ్ ప్రసాద్ కి ప్రజాసంఘాల ఐక్యవేదిక వినతి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** తిరుమలయపాలెం మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని శుక్రవారం తాసిల్దార్ రాంప్రసాద్ కు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు సందర్భంగా ప్రజా సంఘాల జిల్లా నాయకులు మందడి ఇజ్రాయల్ మాట్లాడుతూ. పేరుకు మండలం మాత్రమే కానీ 10 నుండి 20 సం రాలుగా బస్ స్టాండ్ లేక సూదూర ప్రాంతాల నుండి వివిధ ప్రభత్వ కార్యాలయాలకు వస్తున్న మండల ప్రజలు నాఇ బ్బందులు పడుతున్నారు రోజుకు 700 వందల నుండి 800 మధ్య ప్రజలు వివిధ పనులపై మండల కేంద్రం కు వస్తున్నారు, ఎంతో మంది ప్రజా ప్రతినిధులు వచ్చి పోతున్న కానీ, ఎన్ని ప్రభుత్వా లు మారిన కానీ తిరుమలాయపాలెం మండల కేంద్రం లో బస్ స్టాండ్ లేని దౌర్భాగ్య పరిస్తితి ఏర్పడింది. వివిధ పనులపై వస్తున్న ప్రజలు ఎండకాలం లో ఎండకు ఎండుతు, వాన కాలం లో వర్షం లో తడుస్తూ బస్ స్టాండ్ లేక, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలి అని తహశీల్దార్ రామ్ ప్రసాద్ గారికి ప్రజా సంఘాల ఒఅఇ ఆధ్వర్యం లో వినతి పత్రం అందజేశారు ఈ కార్య క్రమం లో నాయ బ్రాహ్మణి మండల నాయకులు ఆలేటి రాములు, సమాచార వేదిక నాయకులు కమటం లక్ష్మణ్, బహుజన నాయకులు కొమ్ము పూలే, నూకతట్టి సల్మాన్ రాజు, నీరుడు లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# కోవర్ట్ లను సస్పెండ్ చేయడం వల్ల నష్టం లేదు : కాంగ్రెస్



**భద్రాచలం,సెప్టెంబర్ 22( మనం న్యూస్ ):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ నుండి ఉబ్బ వేణుని,తెల్లం నరేష్ ను సస్పెండ్ చేయడం దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కంగాల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి చంటి ,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్సా రాఘవ పేర్కొన్నారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలోమాట్లాడుతూ ఉబ్బ వేణు, తెల్లం నరేష్ లాంటి వ్యక్తులు ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారఅంటే వారి వెనకాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారన్న సంగతి ప్రజలకు తెలుసని అన్నారు. ఈ సమావేశంలో కుర్సం మారయ్య, పాయం శేఖర్, సోడి రామ చిట్టి, పాయం తిరుపతిరావు, కుర్స లక్ష్మణ్, సోంది తిరుపతిరావు,మడకం సాయి, అపక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని మిర్చి విత్తనాల వలన నష్టపోతున్న రైతాంగం

## అనుమతి లేని నర్సరీలపై చర్యలు చేపట్టాలి
## న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22, (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం లో వివిధ గ్రామాల్లో అనేక నర్సరీలను విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా నడుపుతూ నాణ్యత లేని మిర్చి విత్తనాలను తీసుకొచ్చి పెంచడం వలన రైతాంగం మొత్తం ఆ మిర్చి నారును వేయటం వలన ఆదిలోనే గుబ్బ రోగం, బొల్లి రోగం, ఏరుకుల్లుడు లాంటి రోగాలు సోకి మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రాంరెడ్డి అన్నారు.ఈరోజు దమ్మాయిగూడెం గ్రామంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో వారు పాల్గొని మాట్లాడుతూ ఆరు కాలం కష్టపడుతూ మిర్చి పంటను వేసుకున్న రైతాంగం మొత్తం నకిలీ విత్తనాల వలన నకిలీ నారు వలన విపరీతంగా నష్ట పోతుందని పెట్టుబడి విపరీతంగా అప్పులు చేసి పెట్టినకూడా మిర్చి పంట ఎదుగుదల లేక అనేక రోగాలతో నష్టం జరుగుతుందని దీని అంతటికి కారణం మండలంలో విచ్చలవిడిగా మిర్చి నర్సరీలను పెట్టి అధికారులు నర్సరీ యజమానులు కుమ్మక్కై రైతాంగం దగ్గర అనేక డబ్బును ఖర్చు పెట్టిస్తున్నారని విపరీతమైన రేట్లను మిర్చి నర్సరీ యజమానులు తీసుకుంటున్నారని రైతులను పీడించి నర్సరీ యజమానులపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.మండల వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఒక పక్క పర్మిషన్ లేని ఫెర్టిలైజర్ షాపులకు మందుల షాపులకు అనధికారికంగా పర్మిషన్లు ఇచ్చి నకిలీ మందులు అమ్ముతున్న వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు తక్షణమే ప్రభుత్వం నర్సరీ యజమానుల పైన మరియు మందుల షాప్ యజమానుల పైన చర్యలు చేపట్టాలని రైతాంగాన్ని ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని వారు అన్నారు, లేనిపక్షంలో పెద్ద మొత్తంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ,పార్టీ డివిజన్ నాయకులు కొర్రపాటి వీరస్వామి,అచ్చ ఉప్పలయ్య, పోలేపొంగు నాగయ్య, శ్రీకాంత్, బ్రహ్మచారి, గడ్డం శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, రామదాసు,పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ



**చర్ల, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):**
చర్ల మండలంలోని 53 చెరువులకు జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా చేప పిల్లల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల ఎంపీపీ గీదా కోదండరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న మాట్లాడుతూ మత్స్యకార సొసైటీలను అభివృద్ధి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నదని, చర్ల మండలంలో 53 చెరువులకు 9 లక్షల 52 వేల పైగా చేప పిల్లలను గ్రామపంచాయతీ చెరువులకు సరఫరా చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ చేప పిల్లల్లో బొచ్చే, రోహు బంగారు తీగ వంటి రకాల చేప పిల్లలను అందించామని తెలిపారు. తాలిపేరు రిజర్వాయర్ లో కూడా చేప పిల్లలను వదిలే కార్యక్రమం అతి త్వరలో ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రామకృష్ణ గ్రామ పంచాయతీల సర్పంచులు కన్నారావు,బాలకృష్ణ, బెండబోయిన నారదలక్ష్మి, సరియం రాదా, కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దాదే బాబు కుటుంబానికి ఎంఎల్ఏ ఆర్థిక సాయం



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :**
మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన దాదే .బాబు అనారోగ్యంతో మృతి చెందడంతో. మృతి విషయం పాలేరు ఎమ్మెల్యే కందాలు ఉపేందర్ రెడ్డికి తెలియజేయగా మన పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాల .ఉపేందర్ రెడ్డి వెంటనే స్పందించి వారి కుటుంబానికిప్రగాఢ సానుభూతి తెలియజేసి ,వారి కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం పిండిప్రోలు బిఆర్ఎస్ గ్రామ శాఖ ద్వారా అందజేశారు. దాదే బాబు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు ఎంపీటీసీ పులిగుజ్జు .వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది సత్యనారాయణ, గోకినపల్లి. వెంకన్న, చామకూరి .వెంకట్, ఎనగందల. సత్యం, కత్తుల. రాజు, పిడతల .రవీందర్, పద ముత్తం .ప్రసాద్, గోపాజి సామేలు, గోపోజి పిచ్చయ్య తదితర నాయకులు అందరూ పాల్గొన్నారు.

# బొమ్మరిల్లులో గణనాధుని ఉత్సవాలు



**కల్లూరు, సెప్టెంబర్ 22( మనం న్యూస్):** వినాయక చవితిని పురస్కరించుకొని ప్రారంభమైన గణేష్ నవరాత్రుల ఉత్సవాలను మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటున్నారు. బొమ్మరిల్లు ఎస్టేట్ లో వినాయక చవితి పర్వదిన నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం సందర్భంగా మహిళలందరికీ సామూహిక అష్టలక్ష్మి కుంకుమ అర్చన పూజతో స్త్రీలకు సర్వ సౌభాగ్యములు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ, పూజ అర్చకులు తదుపరి కార్యక్రమాలను వెల్లడించారు. శనివారం విద్యార్థులందరికి జ్ఞాన విద్య అభివృద్ధి కొరకు పూజ కార్యక్రమం, ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం అనంతరం విఘ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మట్టూరి జనార్ధన్ రావు, వి నాగిరెడ్డి, జి వేణుగోపాల్, కే వంశీ, డి నాగేశ్వరరావు, జె వెంకట్ రెడ్డి, బి శ్రీనివాసరావు, వి రామారావు, నరసింహారావు, డి రమేష్, బి పోతురాజు, టి వీరభద్రరావు, మహిళలు, పిల్లలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు .

# తుమ్మల నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

## ..తుమ్మల వర్గీయులు ముకుమ్మడి రాజీనామా

**తిరుమలయపాలెం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపి వేలాది ఎకరాల బీడు భూములకు తన సుదీర్ఘ అనుభవంతో పాలేరు రిజర్వాయర్ నుండి భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించిన తుమ్మల నాగేశ్వరావు వెంటే మేము ఉంటామని పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం మండలాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు వెయ్యి మంది ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచులు కర్యకర్తలు మూకుమ్మడి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చిగా మారింది. ఈ సందర్భంగా తుమ్మల వ్యక్తిగత నాయకులు సాదు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వర రావు ని సొంత పార్టీ వారే వెన్నుపోటు పొడిచి ఓడించిన వారిని తన పార్టీలో చేర్చుకొని త్రీవ అన్యాయం చేశారని, అయినా తుమ్మల వర్గీయులు ఎంతో సహనంతో చూశారని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వర రావు కి పాలేరు టికెట్ ఇస్తారని ఆశించినప్పటికీ ఇవ్వకపోవడంతో శుక్రవారం మూగమూడిగా రాజీనామా చేశారని తెలిపారు. ఇటీవల తుక్కగుడా విజయభేరి సభలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ కార్గే రేవంత్ రెడ్డి సమక్షంలో తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో తమ వర్గీయులు ఎంతో ఆనందంలో ఉన్నారని, ఎట్టి పరిస్థితిలోనైనా



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సమాయత్తమవుతున్నారని అన్నారు. దీనిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం లో 10 నియోజకవర్గస్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపి లక్ష్యంగా కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్



**కల్లూరు టౌన్, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** కల్లూరు మండలం చిన్నా తండా గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్, యాస వెంకటేశ్వర్రావు, కాటేపల్లి కిరణ్, వైకుంతం శ్రీను, మద్దినేని లోకేష్, కొంగర కోటయ్య, అభిలాష్, ఉబ్బర శ్రీను, మాటూరి జనార్థన్ మరియు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27 కిలోల ఎండు గంజాయి స్వాధీనం



**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** ఖమ్మం రైల్వే ఇన్స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, రైల్వే ప్రొటెక్షన్ సిబ్బంది, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారితో కలిసి ఖమ్మం నుండి మధిర వరకు కోణార్క్ ఎక్స్ప్రెస్‌లో సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న రెండు లగేజీ బ్యాగులను దొరికాయి. వాటిని తెరిచి చూడగా దానిలో సుమారు 27 కేజీల ఎండు గంజాయి పొట్లాలు దొరికాయి. ఆ బ్యాగులకు సంబంధించిన వారు ఎవరూ లేకపోవడంతో ఖమ్మం రైల్వే స్టేషన్ కి తీసుకొచ్చి వాటిని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారికి అందచేశారు.

# పాలేరు ఎమ్మెల్యేగా మళ్లీ కందాలే గెలవాలి

## .... మసీదులో ప్రార్థన చేసిన ఎంపీపీ

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** పాలేరు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మళ్లీ పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ తిరుమలాయపాలెం మండల పరిధిలోని సోలిపురంలోని మసీదులో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలే మళ్లీ మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిగా కేసీఆర్ గెలవబోతున్నారని అన్నారు. పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మళ్లీ కందాళ ఉపేందర్ రెడ్డి గెలుస్తున్నారని ఆశ వ్యక్తం చేస్తూ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం



అభీవృద్దిలో భాగంగా తిరుమలాయపాలేం మండల అభివృద్ధి కోసం దాదాపు 30 కోట్ల నిధులను మంజూరు చేశారని వాటిని గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్స్ సభ్యులు సైపుద్దీన్, స్థానిక సర్పంచ్ జ్యోతి శ్రీను, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రారంభించిన రూరల్ ఎస్ఐ



**మధిర, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** మండల పరిధిలోనినక్కలగరువు (బుచ్చిరెడ్డిపాలెం) గ్రామంలో బాల గణపతి ఉత్సవ కమిటీ వారి ఏర్పాటు చేయబడిన అన్నదాన కార్యక్రమంలో రూరల్ ఎస్సు ఎండి ఉతఫాల్ రఫీ ఏడి అనురాధతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మధిర కరెంటు ఏడి గారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ వినాయక చవితి ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్కరి జీవితాలు ఆనంద వెలుగులో నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల గణేష ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు.

## రేగా కాంతారావును కలిసి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్



**అశ్వాపురం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** ప్రభుత్వ విప్ రేగా కాంతారావును ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిద్ధిబోయిన రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ద్వాలియా తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సార్ మా మొర ఆలకించండి

## ...అంగన్వాడి ఉద్యోగులు కొంగ జపం

**మధిర, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు , రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా 11వ రోజు మధిర లోని ఎమ్మార్వో ఆఫీస్ మెయిన్ రోడ్డు నందు కెసిఆర్ సార్ మా మొర ఆలకించండి అంటూ కొంగ జపం కార్యక్రమాన్ని చేశారు.. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు చావా పద్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు, ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అయినవారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించలేదని, కనీస వేతన చట్టం అమలు పరచడం లేదని, అదనపు పనికి వేతనం ఇవ్వటం లేదని పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగులను ఆయాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అదనపు, పనికి అదనపు వేతనం ఇవ్వాలని రాజకీయ ఒత్తిడి లను నివారించాలని, పని భారాన్ని తగ్గించాలని ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించాలని ఇప్పటివరకు తొమ్మిది రోజుల పాటు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి కళ్ళు లేవని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, సిఐటియు మధిర టౌన్ కన్వీనర్ పడకంటి మురళి, సిఐటియు నాయకులు మధు. తదితరులు పాల్గొన్నారు.



## కవితక్కా.. మహిళా బిల్లుపై కబుర్లు మానుకో: కొవూరి



**ఏన్కూరు, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** మహిళా బిల్లుపై మాట్లాడే హక్కు ఎమ్మెల్సీ కవితకు లేదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన ఏన్కూరులో విలేకరులతో మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న మహిళ బిల్లును బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తే మహిళా బిల్లుపై ఏనాడూ మాట్లాడని పార్టీలు అది మా విజయమంటే మా విజయం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. వీరి రెండు నాలుకల ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కల్వకుంట్ల కవిత ఇలాంటి తప్పుడు ప్రచారం మానుకోవాలని లేకుంటే తెలంగాణ సమాజం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. నా మూలంగానే మహిళా బిల్లు అమలులోకి వచ్చిందని చెప్పుకుంటున్న కవిత తన కల్లబొల్లి మాటలు మానుకోవాలని కొవూరి నాగేశ్వరరావు కోరారు.

# దద్దరిల్లిన కలెక్టరేట్

3 గంటల పాటు రోడ్డు దిగ్బంధం
యాదవ్, కురుమల కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం
రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ

**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** గొర్రెల పంపిణీ పథకం ద్వారా యాదవ, కురుమల ఆత్మగౌరవాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తుందని డీడీలు కట్టించుకుని గొర్రెల పంపిణీ చేపట్టకుండా అవమానాలకు గురి చేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కలెక్టరేట్ ఎదుట 3 గంటల పాటు హై రోడ్డు దిగ్బంధం చేసి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రం జిల్లా కలెక్టర్ అందజేయడం జరిగింది. మహాధర్నా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెర్వు కోటేశ్వరావు, తుశాకుల లింగయ్య లు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా లో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాసాని అయిలయ్య మాట్లాడుతూ గొర్రెల కోసం డీడీలు కట్టి గత 15 నెలలుగా ఎదురుచూస్తున్న అనేకమంది యాదవ, కురుమ కుటుంబాల సభ్యులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు . ఆడ కూతుళ్ల మెడలో పుస్తెలతాలు కుదవ పెట్టి కొందరు, ఫైనాన్స్ వడ్డీలకు తెచ్చి కొందరు, సాధారణ వడ్డీలకు తెచ్చి కొందరు నాటికి 90 శాతం మంది చెల్లిస్తూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ మాట్లాడుతూ 15 నెలల కాలంలో 11,000 మంది డిడి డబ్బులు చెల్లిస్తే కేవలం 600 మందికి గొర్రెలు పంపిణీ జరిగిందన్నారు. యాదవ్, కురుమలు యాదవ కురుమల అడిగితే తెచ్చిన స్కీము కాదని, ఏ సంఘాలతో మేధావులతో చర్చించిన దాఖలాలు లేవని, ప్రభుత్వమే అనుకోని పథకం పెట్టి లబ్ధిదారుల వాటా కట్టించుకుని ఇవ్వటం చేతగాక మాట మీద తాను నిలబడలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇతర పథకాల మాదిరిగానే వాటాధనం ప్రభుత్వమే భరించి నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని, పట్టణ ప్రాంతాలకు ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కు గొర్రెల సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వరరావు, అఖిల భారత యాదవ యువ అధ్యక్షులు చిత్తారు సింహాద్రి, యాదవ సంఘం జిల్లా నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లిక



నరసయ్య, వివిపాలెం మాజీ యంపిటిసి హనుమంతరావు, నాయకులు మొర్రిమేకల కోటయ్య లు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నా లో సంఘం జిల్లా నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, దొంతెబోయిన నాగేశ్వరరావు, కొండబోయిన నాగేశ్వరరావు, గుమ్మా నరసింహారావు, పంబాద్రి, బట్టు నరసింహారావు, గాయం తిరుపతిరావు, రాచబంటి బత్తిరన్న, కంపసాటి శివ, కుర్ర వెంకటరామయ్య, వీరయ్య, రాచబంటి రాము, కొండయ్య, నాగేశ్వరరావు, ఎరబోయిన గోవిందు, ఎర్ర తిరుపతిరావు, మారుతి కొండల్ రావు, తెల్లగొర్ల లింగస్వామి, అంగిరేకుల నరసయ్య, బట్టు పురుషోత్తం, చింతలచెరువు శీను, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# 30న భద్రాద్రిలో మంత్రి కేటీఆర్ పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**భద్రాచలం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** ఈ నెల 30వ తేదీన భద్రాచలం నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖా మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం భద్రాచలంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని, పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు రేగా సలహాలు,సూచనలు అందించారు. ఆయన వెంట తెల్లం వెంకట్రావుతో పాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## గణపయ్యను దర్శించుకున్న ఎస్ఐ





**అశ్వాపురం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** మండల కేంద్రంలో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి గణపయ్య స్వామిని ఎస్ఐ సురేష్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విస్తృతంగా పర్యటించిన మద్ది శ్రీనివాస్‌రెడ్డి

## కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని , నేలకొండపల్లి మండల కేంద్రంలో, పైనంపల్లి , సుద్దేపల్లి, బొదులబండ గ్రామాలలో టిపిసిసి సభ్యులు మద్ది శ్రీనివాస్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. సోనియా గాంధీ ప్రకటించిన కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మద్ది మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 100 రోజులు లోపల, కాంగ్రెస్ గ్యారంటీ కార్డు లోని మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత అంశాలను తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి వెంకన్న , జిల్లా మైనార్టీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్, సిపిఐ జిల్లా నాయకులు కర్నాటి భాను ప్రసాద్, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు గండికోట సుబ్రహ్మణ్యం, బీసీ సెల్



మండల అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మాతల రామకృష్ణగౌడ్, ఎస్టీ సెల్ మండల నాయకులు భూక్యా సీత్య, మండల ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు సూరేపల్లి ప్రేమ్ కుమార్, పైనంపల్లి ప్రెసిడెంట్ కొండ్రు విజయమ్మ, క్రాంతి , పైనంపల్లి ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య గౌడ్, వార్డ్ మెంబర్ సిద్దెల గురునాథం, గరిడేపల్లి రామారావు, గ్రామ శాఖ నాయకులు నాగటి లక్ష్మీనారాయణ , బత్తుల గోవిందు, కాంగ్రెస్ యువజన నాయకులు అనంతు నాగేంద్రబాబు గౌడ్, మొక్క వెంకటేశ్వర్లు గౌడ్ , కాసాని శ్రీకాంత్, గుండు మహేష్ గౌడ్, ఊబ ఖాజా, భూక్యా సునీల్, కొమ్మెర ఉపేందర్ యాదవ్, పొట్టపెంజెర రవి, సూరేపల్లి సుధాకర్, కాసాని పుల్లయ్య, కాసాని ఉదయ్, దేశ బోయిన వెంకటేశ్వర్లు, గణేష్ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు జూనియర్ కళాశాలను సందర్శించిన డిఐఈఓ రవిబాబు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని ప్రభుత్వ కళాశాలను ఖమ్మం డిస్ట్రిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రవిబాబు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిలబస్ ను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా అన్ని ముఖ్యమైన సబ్జెక్ట్ విషయాలు మళ్ళీ రివిజన్, చేయాలని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలని సాధారణ క్లాస్ తరగతులతో పాటు ఎంసెట్,ఎన్ఈఈటి, ఐఐటి తరగతులు నిర్వహించాలని రోజువారీ అటెండెన్స్ తో పాటు టీచింగ్ డైరీ లను క్రమం తప్పకుండా రాయాలన్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. బాగా చదవాలని సబ్జెక్టులలో ఏమైనా అర్థం కానీ విషయాలు ఉంటే అధ్యాపకులను అడిగి తమ డౌట్లను నివృత్తి చేసుకోవాలన్నారు పరీక్షా కాలం దగ్గర పడుతుందని కావున సమయం వృధా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఎంఎల్ఏ సతీమణి ప్రత్యేక పూజలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22 (మనం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేలకొండపల్లి మండలం లో ముఠాపురం, శంకరగిరి తండా, కట్టకొమ్ము తండా, రాజేశ్వపురం, చేన్నారం, కొత్తూరు, మంద్రాజ్ పల్లి గ్రామాల్లోని గణేష్ మండపాలను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ సందర్శించారు. వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం బ్రహ్మయ్య జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి .ఎంపీపీ వజ్జా రమ్య .వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరు శాంత. మన రాజ్ సర్పంచ్ నెల్లూరు అనురాధ .నాయకులు వజ్జా శ్రీనివాసరావు. నెల్లూరు లీల ప్రసాద్. వెంకటేశ్వరరావు కోటి సైదా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అసంక్రమణ వ్యాధుల రోగుల వివరాల నమోదుపై శిక్షణ

**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఈ రోజు వైద్యులకు, సూపెర్వైసర్స్, ఎ.ఎన్.ఎం.లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధుల 3వ రౌండ్ స్క్రీనింగ్ యాప్ లో రోగి వివరాలు ఎలా ఎంట్రీ చేయాలో అనే దాని పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి.మాలతి హాజరై మాట్లాడుతూ కొత్త యాప్ లో వివరాలను ఎలా అప్ డేట్ చేయాలో శిక్షకులు వివరిస్తారని శ్రద్ధగా విని డౌట్స్ ని నివృత్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం లక్ష్యాలను సాధించాలని, రొటీన్ ఇమ్యూన్యేషన్ లో కూడా వెనుక బడి యున్నామని దానిని కూడా పెంచే విదంగా చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాదుల నివారణ కార్యక్రమాలు, మలేరియా డెంగీ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని, వ్యాదుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని చెప్పారు. అసంక్రమణ వ్యాదుల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వి.సుబ్బారావు మాట్లాడుతూ కొత్త యాప్ పట్ల జాగ్రత్తగా చూసి అన్ని కాలమ్స్ ఎలా నింపాలో చెపుతారని వొచ్చే నెల 6వ తారీఖు నుండి అప్ లోడ్ చేయాలని, అలాగే ప్రతి వక్కరికి ఆయుష్మాన్ భవ హెల్త్ అకౌంట్ (అభా) కార్డు ను క్రియేట్ చేయాలని తద్వారా ఈ యాప్ ను ఎంట్రీ చేయాలని కోరారు తధానంతరం శిక్షకులు డాక్టర్ బాలకృష్ణ, నాగరాజు, కృష్ణమోహన్ యాప్ గురించి వివరించి, ప్రతి వక్కరితో ప్రాక్టికల్ గా ఎంట్రీ చేయించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం మిషన్ ఇంద్రధనస్సు, వ్యాది నిరోధక టీకాల అమలును ఏ.ఎన్.ఎమ్.లు ఖ రీజీ యాప్ లో ఆన్ లైన్ ఎలా చేయాలో డాక్టర్ నిఖిల్ వివరించారు. ఇక నుండి ఈ యాప్ లో పిల్లలకు అందించిన ప్రతి వాక్సిన్ యాప్ లో అప్ డేట్ చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికార్లు డాక్టర్ సైదులు, డాక్టర్ ప్రమీల, డెమో జి.సంబశివరెడ్డి, ఎన్.సి.డీ.కో ఆర్డినేటర్ లు సత్యనారాయణ, మురళి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు 18 వేల పారితోషికం అందించాలి

## ఈనెల 25 నుండి చేపట్టే సమ్మెపై వైద్యాధికారికి నోటీస్
## జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 22(మనం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల వారితోషికం అందించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న చేస్తున్న సమ్మెపై శుక్రవారం స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కు నిరవధిక సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గత 32 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అరకొర పారితోషికంతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరల భారంతో వారికి ఇస్తున్న పారితోషికం ఏ మాత్రం సరిపోక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గతం కంటే పని భారం మరింత పెరిగిందన్నారు. రికార్డులు వ్రాయడం, ప్రభుత్వ సర్వేలు చేయించడం, గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు షుగర్, బీపీ పరీక్షలు చేయడం కుష్టు రోగులకు సైతం నిత్యం పరీక్షలు నిర్వహించడం, అవసరమైన మందులు పంపిణీ చేయడం వంటి పనులలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కరోనా సమయంలో కూడా నిత్యం రోగులను పరీక్షిస్తూ కరోనా నియంత్రణకు విశేషమైన కృషి చేశారని ప్రశంసించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి పనితీరుకు గుర్తించి ప్రశంసా పత్రంతో పాటు హెల్త్ అండ్ గ్లోబల్ లీడర్ గా అవార్డులు కూడా అందించారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి సేవలను గుర్తించి 18 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం నుండి అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఈనెల 25 నుండి నిరవధిక సమ్మె రూపంలో ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండలరావు, ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు జి జ్యోతి, కార్యదర్శి బి విజయ, ఎస్ జ్యోతి, ఎస్కే హసీనా, కవిత, విజయలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్‌చైర్ పర్సన్



**మధిర, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** మధిర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్ర వారం ఆయుష్మాన్ భవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ వైద్యులు ఎండీ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలు వారి గూడెం లో అన్నదానం



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 22 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఏలువారిగూడెం గ్రామంలో వినాయక వినాయక నవరాత్రులలో భాగంగా సన్ కి ఎమ్మెల్యే కుమార్తె దీప్తి పాల్గొన్నారు. కుంకుమ పూజ చేశారు. ఆమె కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె కోరారు. విగ్రహాలకు పదివేల రూపాయలు అందజేసి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జి ఉపేందర్, ఎలమా రెడ్డి అశోక్ రెడ్డి, యమునా రెడ్డి, కుమార్, పి ముత్తయ్య, రేఖ, కుమార్, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో అన్నదానాలను ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. సంభాని నగర్, ముస్తఫానగర్, పంపింగ్ వెల్ రోడ్, మామిళ్లగూడెం, బి.కె. బజార్ తదితర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకుని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు దయాకర్ రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు.

మనం
మహబూబాబాద్

# అక్రమార్కులపై ఉక్కుపాదం

## తొర్రూర్ డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు

**మరిపెడ,సెప్టెంబర్ 22,(మనం న్యూస్):** డివిజన్ పరిధిలోని ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూర్ డిఎస్పి జి వెంకటేశ్వర బాబు ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో లోని కస్నాతండలో మరిపెడ సిఐ ఎల్ రాజు ఆధ్వర్యంలో 5:30 నుంచి 7:30 గంటల వరకు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి. కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 10 క్వింటాల రేషన్ బియ్యం, 25 బైకులు, ఐదు లీటర్ల గుడుంబా, 50 కేజీల నల్ల బెల్లం, 20 వేల విలువ చేసే మద్యం బాటిళ్లు, స్వాధీన పరుచుకున్నామన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. గ్రామాలతోపాటు తండాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. ప్రతి గ్రామంలో దొంగతనాలు చేసేవారు ఉంటారని, వారిని ప్రజలు



ప్రోత్సహించొద్దని అన్నారు. ఈ తనిఖీలు తొర్రూర్ సిఐ, సబ్ డివిజన్ పరిధిలోని పదిమంది ఎస్సైలు ,సుమారు 45 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా కుంకుమ పూజ

**మరిపెడ,సెప్టెంబర్ 22,(మనం న్యూస్):** ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని మరిపెడ మూడవ ఎస్సై ఎండీ మౌలానా అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్ రేసు సునీత –సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మహిళలకు కుంకుమ పూజ మహోత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. వారి చేతుల మీదుగా కుంకుమ పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ దైవభక్తిని కలిగి ఉన్నప్పుడే ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, విష్ణువర్ధన్,వి శ్రీనివాస్, సురేష్, డి వెంకన్న,రాంబాబు,యాదగిరి, సత్యనారాయణ, రవికుమార్, నిరంజన్ రెడ్డి, యాదయ్య, సల్మాన్ , రామచంద్రయ్య,భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**పెద్దవంగర, సెప్టెంబర్ 22, (మనం న్యూస్):** ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సెప్టెంబర్ 25 వ తారీఖున నిర్వహించే మేఘ జాబ్ మేళాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య అన్నారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల యూత్ మరియు సోషల్ మీడియా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ మండలంలోని పదవ తరగతి నుండి ఆపైన చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు దాదాపు 80 కంపెనీలు నిరుద్యోగ యువతీ యువకుల కోసం రావడం జరుగుతుందని ఈ యొక్క చక్కటి సదావకాశాన్ని గ్రామాలలో ఉండే ప్రతి ఒక్క యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మండల రైతు కోఆర్డినేటర్ సోమారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు



కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఎఫ్ ఏ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామ్మూర్తి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్,సోషల్ మీడియా ఇన్చార్జి రాకేష్, ప్రధాన కార్యదర్శి దేశెట్టి వెంకటేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు కూకట్ల యాకన్న, బిక్షపతి, వివిధ గ్రామాల యూత్ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గున్నేపల్లి లోవిషాదం..

## కత్తితో కోసుకొని వ్యక్తి మృతి..

**దంతాలపల్లి, సెప్టెంబర్22(మనం న్యూస్):** మండలం గున్నపల్లి గ్రామానికి చెందిన అల్లి మహేష్ అనేవ్యక్తి మద్యం మత్తులో కత్తి తో కోసుకుని మృతి చెందినట్లు శుక్రవారం వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే గున్నెపల్లి గ్రామానికి చెందిన అల్లి మహేష్ ఇంటి బైట ఒకవైపు తాళం వేసిఉండగా,లోపట గడియ పెట్టి ఉంది వ్యక్తి చేతికి గాయాలు పక్కన కత్తి వ్యక్తి మృతి చెంది ఉన్నాడు ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలీయా వచ్చింది ఇట్టి విషయం పై దంతాలపల్లి ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేసారు పూర్తి వివరాలుఇంకా తెలియాల్సి ఉంది

# వేములపల్లిలో మహా అన్నదానం..

**దంతాలపల్లి, సెప్టెంబర్22 (మనం న్యూస్):** దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామం లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేములపల్లిలో బారసా గ్రామపార్టీ అధ్యక్షుడు గుమ్మడవెళ్లి ఉప్పలయ్యా, గుమ్మడవెళ్లి పర్శయ్యా, గుమ్మడవెళ్లి వెంకన్న బాబు లు



మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నవరాత్రి సందర్భంగా ప్రజలు వినాయకుడిని నిష్ఠ తో పూజించి,సకల విఘ్నాలను తొలిగొంచే విగ్నేశ్వరుడి సేవలో ధరించాలి ప్రజలకి తెలియజేసారు ఈ కార్యక్రమ ములో వినాయక ఉత్సవ కమిటీ మహేందర్, రవి, ప్రవీణ్,శ్రీకాంత్,ఉమేష్,తదితర గ్రామా ప్రజలు పాల్గొన్నారు

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**తొర్రూరు, సెప్టెంబర్ 22 (మనం న్యూస్)**: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్ లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు నమూనా పోలింగ్ నిర్వహించి, తద్వారా ఓటింగ్, ఎన్నికల విధానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా నమూనా ఎన్నికల్లో పాల్గొన్నారు. తొర్రూరు కౌన్సిలర్లు పలువురు విద్యార్థులు నామినేషన్లు వేయడంతో పాటు బ్యాలెట్ పేపరు ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్ని కల్లో గెలుపొందిన విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాలపై అవ గాహన కల్పించారు. ఓటర్లుగా, అభ్యర్థులుగా, ఎన్నికల అధికారులుగా, పోలీసులుగా విద్యార్థులు వ్యవహరించారు. దీంతో పాఠశాలలో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా




కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ... ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన అవసరమని, భవిష్యత్తులో విద్యార్థులే దేశానికి నాయకత్వం వహిస్తారని తెలిపారు.ఎన్నికల విధానం తెలియడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న, డైరెక్టర్ కేవీ రెడ్డి, విజయభాస్కర్, శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హరిహరక్షేత్ర దేవాలయంలో కుంకుమపూజ

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 22(మనం న్యూస్):** వినాయ కచవితి వేడుకల్లో భాగంగా టిఎన్జిఓ కాలనీలోని హరి హర క్షేత్ర దేవాలయంలో శుక్రవారం నిర్వహకులు కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కావాల్సిన పూజా సామాగ్రిని జీడికంటి మంజుల, వేణు దంప తులు సమకూర్చారు. వారి సహాయ సహ కారాలతో అందరికీ పూజ సామాగ్రిని సమ కూర్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు, కన్వీనర్ సోమయ్య, కమిటీ సభ్యులు నాగచారి తదితరులు పాల్గొన్నారు.





# సైదులు కరాటే స్కూల్ వారి ఆధ్వర్యంలో కుంకుమ పూజ

**ఖమ్మం, సెప్టెంబర్ 22(మనం న్యూస్)** : సైదులు కరాటే స్కూల్ వారి గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు . 33వ డివిజన్ మహిళలు సుమారుగా 500 పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . తదుపరి స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి – వీరభద్రం దంపతుల చేతుల మీదుగా పాల్గొన్న మహిళలకు గిఫట్స్ అందజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన తోట ఉమారాణి వీరభద్రం కు మరియు ప్రముఖ కరాటే మాస్టర్ గోపతి సైదులు , సఫియా , ఎం.ఎస్ చిన్ని , కమిటీ సభ్యులు ఎస్కె అన్వర్ , ఎస్కె గౌస్ పాషా, గోపతి విగ్నేష్ , గోపతి గణేష్ , సమీర్ , లాలు , వేణు , రజియా , గౌసియా , రంజాన్ పాల్గొన్నారు.

